నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

1

మహబూబ్‌నగర్

మంగళవారం | సెప్టెంబర్ 17, 2024 | www.navatelangana.com


రక్తదానం, విద్యాదానం గొప్ప దానాలు : ఎమ్మెల్యే

నవ తెలంగాణ మహబూబ్‌నగర్



రక్తదానం,విద్యాదానం రెండు గొప్పదానాలని , వీటిని మించిన దానం మరొకటి లేదని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం "మహబూబ్ నగర్ టీం సోషల్ వర్కర్స్ వెల్ఫేర్ సొసైటీ" ఆధ్వర్యం లో మిలాద్ ఉన్ నబి పండుగను పురస్కరించుకుని అల్మాస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి, మాట్లా డుతూ.. అన్నిదానాల కన్నా రక్తదానం మిన్నఅని, అత్యవసర సందర్భా లలో ఎంతో మంది ప్రాణాలను కాపాడేది ఈ రక్తమేనని అన్నారు. అలాగే విద్యాదానం చేస్తే ఎందరో జీవితాలను నిలబెట్టి, వారి భవిష్యత్తు కు బాటలు వేసినవారిమి అవుతామని ఆయన చెప్పారు. మంచి పనులు చేయడంలో మన మహబూబ్ నగర్ నెంబర్ వన్ కావాలని ఆయన ఆకాంక్షించారు. రక్తదానం లో పాల్గొన్న రక్తదాతలకు ప్రశంసాపత్రం అందించి అభినందించారు.నిర్వాహకులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. అనంతరం రెడ్ క్రాస్ సభ్యులను, మరియు నిర్వాహకులకు మెమొంటోలు అందించారు. కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ లయన్ నటరాజ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, మహమ్మద్ అజాజ్, ఫయాజ్, ఇబ్రహీం ఖాద్రి, మహమ్మద్ అబ్దుల్ రహీం, కాలేద్ నవీద్, మజర్ షహీద్, హమ్మద్ అల్తాఫ్, రెడ్ క్రాస్ బాబుల్ రెడ్డి, పీర్ మహమ్మద్ సాదిక్ పాల్గొన్నారు.

బాలగంగాధర్ తిలక్ ఆదర్శప్రాయుడు:ఎమ్మెల్యే



బాలగంగాధర్ తిలక్ ఆదర్శప్రాయుడు అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ పట్టణ, కేంద్రంలోని అశోక్ టాకీస్ చౌరస్తా దగ్గర ఏర్పాటు చేసిన బాల గంగాధర్ తిలక్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు మద్ది యాదిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, చంద్రయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్, బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, లక్ష్మణ్ యాదవ్, మెట్టుకాడి శ్రీనివాస్, రామాంజనేయులు , పాండురంగం, అంజయ్య , ప్రశాంత్, లక్ష్మణ్ నాయక్, శ్రీనివాసులు, మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డికి మండల నాయకులు పరామర్శ

నవ తెలంగాణ -నవాబ్‌పేట

ఇటీవల మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతా రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు.ఈ నేపథ్యంలో సోమవారం వారి స్వగ్రామం ఆవంచలో శ్వేతారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి లక్ష్మారెడ్డిని వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు లావుడియా రాములు నాయక్ సీనియర్ నాయకులు నాగిరెడ్డి,కృష్ణయ్య గౌడ్,దుబ్బ రవికిరణ్,హరి నాయక్,బీమయ్య,వెంకటేష్ నాయక్ మండల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

రక్తదానం మానవతకు దర్పణం


నవ తెలంగాణ- మహబూబ్ నగర్



రక్తదానం మానవతకు దర్పణమని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ అన్నారు. జిల్లా కేంద్రం మోతీనగర్‌లోని సాద్ మజీద్ లో మిలాదున్నబీ వేడుకల సందర్భంగా సిద్ధిఖ్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఇంతియాజ్ ఇసాక్ సందర్శించారు.మనం ఇచ్చే రక్తదానంతో ఒకరి ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు.కార్యక్రమంలో నిర్వాహకులు సిద్దిఖ్, ఖాజి గౌస్ మొహియోద్దీన్, బీఆర్ఎస్ నాయకులు ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థికి గ్రాండ్ చాంపియన్ షిఫ్

నవతెలంగాణ-మహబూబ్ నగర్



జడ్చర్ల పట్టణంలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల మైదానంలో శిక్షణ తీసుకుంటున్న దామోదర్ మెరుగైన ప్రతిభ కనబరిచి గ్రాండ్ చాంపియన్ షిప్ సాధించినట్లు జీకే మాస్టర్ షోటోకాన్ జిల్లా అధ్యక్షుడు, సీనియర్ కరాటే మాస్టర్ శివకుమార్ తెలిపారు. ఈ పోటీల్లో దామోదర్ కతాస్ విభాగంలో గ్రాండ్ చాంపియన్ షిప్ పొందినట్లు తెలిపారు. అదేవిధంగా బ్లాక్ బెల్ట్ వేపన్ విభాగంలో స్వర్న పవర్ ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులను జీకే మాస్టర్ షోటోకాన్ చీఫ్ జి.క్రిష్ణయ్య, సీనియర్ మాస్టర్ ఇలియాజ్ బిన్ సిద్దిఖీ, శివ కుమార్, టోర్నీ ఆర్గనైజర్ సయ్యద్ అశ్వాక్ అభినందించి గ్రాండ్ ఛాంపియన్ ట్రోఫీ అందజేశారు.


పేదలకు బ్రెడ్లు, పండ్ల పంపిణీ

నవతెలంగాణ మహబూబ్ నగర్

ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ జహంగీర్ బాబా ఆధ్వర్యంలో మిలాద్-ఉన్-నబీ సందర్భంగా సోమవారం పట్టణంలోని పలుచోట్ల నిరుపేదలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. జహంగీర్ బాబా మాట్లాడుతూ ప్రవక్త (స.అస) మానవత్వ సందేశాన్ని అందించినట్లు తెలిపారు. గత 27 సంవత్సరాలుగా తమ సొసైటీ ఆధ్వర్యంలో ప్రజాసేవ చేస్తున్నట్లు తెలిపారు. ఫుట్‌పాత్‌లపై నివసించే నిరుపేదలకు బెడ్ షీట్, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విద్యా సామగ్రి, పిల్లలకు చిత్రలేఖనం పోటీలు, క్రీడా పోటీలు,ప్రభుత్వం చేపడుతున్న పథకాలు,ప్రజలకు అవగాహన కల్పించేందుకు మొక్కలు నాటడం, ఓటు ప్రాధాన్యతను ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి మహమ్మద్ యాకూబ్, షేక్ మహమూద్, మెహబూబ్ అలీ జవాద్, అమీనా తదితరులు పాల్గొన్నారు.

శృతి మరణం పై లోతుగా దర్యాప్తు చేయండి : ఎమ్మెల్యే

నవతెలంగాణ- జడ్చర్ల



శృతి మరణంపై లోతుగా దర్యాప్తు చేయండని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. గచ్చిబౌలి లోని రెడ్ స్టోన్ హెూటల్ లో సోమవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన జడ్చర్లకు చెందిన నర్సింగ్ విద్యార్థిని. శృతి మృతిపై లోతుగా దర్యాప్తు చేయాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పోలీసు అధికారులను కోరారు. జడ్చర్ల కు చెందిన శృతి మృతిపై ఎమ్మెల్యే గచ్చిబౌలి పోలీసుల తో మాట్లాడి సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. శృతి మృతిపై ఆమె తల్లితండ్రులుఅత్యాచారం, హత్యగా అనుమానిస్తున్న నేపథ్యంలో ఈ సంఘటన పై లోతుగా దర్యాప్తు చేసి శృతి కుటుంబానికి న్యాయం చేయాలని అనిరుధ్ రెడ్డి పోలీసు అధికారులను కోరారు.

వైభవంగా విఘ్నేశ్వరుని నిమర్జనం

నవతెలంగాణ- నవాబుపేట



.జై బోలో గణేష్ మహారాజ్ కి జై అంటూ సత్రోనిపల్లి తండవాసులో విఘ్నేశ్వరుడి నిమర్జనం నవాబుపేట మండల పరిధిలోని కొల్లూరు సత్రోనిపల్లి తాండారాణాప్రతాప్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా సోమవారం మధ్యాహ్నం తండ వాసులకు విస్లావత్ చంద్రబాబు నాయక్ రుక్మిణి బాయి దంపతులు అన్నప్రసాదం చేశారు.గణనాథుడికి ప్రత్యేకంగా అలంక రించిన వాహనం లో తరలించి గిరిజన మహిళలచే నృత్యం,యువకుల డ్యాన్సులు, లంబాడి భాషలో భజనలు చేస్తూ నృత్య ప్రదర్శనలు చేస్తూ పురవీధుల్లో ఊరేగించి ఘనంగా శోభయాత్రను నిర్వహించారు.నిమజ్జన కార్యక్రమంలో తుల్సీరాంనాయక్, నవాబుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్,శ్రీవీరాంజనేయ స్వామి దేవాలయ ప్రధాన కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ వడ్ల నరసింహచారి,వీరాంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ జి రాజు,గ్రామ పెద్దలు మోహన్‌లాల్, చంద్రబాబునాయక్, సేవ్యానాయక్,మహ్మద్ ఖాజా మైనోద్దిన్, గోపాల్ గౌడ్, పెట్యనాయక్, రత్నబాబునాయక్, రాఘవేంద్ర రాజు,గణేష్ నాయక్,కోటి తులసిరామ్ నాయక్, సున్నాల కృష్ణయ్య,గాజుల ఖాజా,టాక్రు నాయక్, రత్న బాబునాయక్,మహేష్ నాయక్,ఉత్సవ కమిటీ సభ్యులు విస్లావత్ ప్రతాప్, కిషోర్ కుమార్,బలరాం, గణేష్, మహేష్, రామ్నాయక్, తారాసింగ్ ,శ్రీహరినాయక్,గోపాల్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమ్మె తాత్కాలిక విరమణ

నవతెలంగాణ- మహమ్మదాబాద్



మండల గ్రామపంచాయతీ కార్మికులకు గత 12 నెలల నుండి జీతాలు రాకపోవడంతొ కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఉండడంతో గతంలో అధికారులకు విన్నవించుకున్న కూడా ఫలితం లేకపోవడంతో శుక్రవారం నుంచి సమ్మెలో కూర్చోవడం జరిగింది. గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెల్లో నాలుగు రోజులు కూర్చోవడంతో గ్రామంలో రోడ్లపై చెత్త పేరుకుపోయినది.దీనికిరాజకీయ నాయకులు స్పందించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే ఎమ్ నారాయణ,డీసీసీ అధ్యక్షుడు కమతం విష్ణువర్ధన్ రెడ్డి,డీసీసీబీ మాజీ చైర్మన్ కమతం రాజేందర్ రెడ్డి, మాజీఉప సర్పంచ్ అశోక్, గుళ్ళ శివకుమార్, వేణు గౌడ్ ఆధ్వర్యంలో ఎంపీఓను గ్రామపంచాయతీ సెక్రటరీ పిలిపించి వారి సమక్షంలో ఒక్కొక్క కార్మికునికి 50వేల చొప్పున అకౌంట్లో వేయిస్తానని సెక్రెటరీ రాఘవేంద్ర రెడ్డి హామీ ఇచ్చారు. దీంతొ కార్మికులకు స్వీట్లు తినిపించి సమ్మెను విరమింపచేశారు.సమ్మెను తాత్కాలికంగా విరమించి నట్లు జిల్లా సీఐటీయూ కార్యదర్శి కురుమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో శివరాములు,చంద్రమ్మ, వెంకటమ్మ,వెంకటయ్య,రాములు, నాగమణి తదితర కార్మికులు పాల్గొన్నారు.

జామను కుమ్మేసిన ఎర్ర పురుగు

- పైకి నిగనిగా..లోపట పురుగులమయం
- నిండా మునిగిన రైతులు
- 9 నెలలుగా కాయలేదు.. పూత లేదు
- కౌలు చెల్లించలేక పోతున్నాం: రైతులు



ఆరోగ్యానికి అన్నీ రకాల శ్రేయస్కరమని చెబుతున్న జామ తోటల సాగుచేసే కౌలు రైతులు కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నారు. 9 నెలలుగా ఖాతాపూత లేదు. చెట్టుకు ఒకటో రెండు కాయలు కాసినా ఎర్ర పురుగు తొలచి వేస్తున్నాయి. ఎకరాకు 15 టన్నులు వస్తేనే పెట్టుబడి వస్తుంది. అధిక వర్షాలతో పాటు ఎర్ర పురుగు తొలవడం రైతులు నిండా మునుగుతున్నారు. ఎకరాకు లక్షన్నర పెట్టుబడి పెట్టి అప్పుల్లో కూరుకుపోయిన కౌలు రైతులను ఆదుకోవాలని రైతు సంఘాలు కోరుతున్నారు.

నవ తెలంగాణ-
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పండ్ల తోటల యజమానులతో పాటు కౌలు రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు.గతంలో లాభదాయకం లేని వందలాది ఎకరాల మామిడి తోటలను తొలగించారు.బొప్పాయి దానిమ్మ తోటలను సైతం రైతులు తొలగించారు.ఇప్పుడు అదే పరిస్థితి జామ తోటలపై పడింది. రెడ్ కాటన్ బగ్ అనే వైరస్ పత్తి పంటలకు సోకేది. ఇప్పుడు అదే వ్యాధి జామ పంట లకు మొదలైంది.చూడడానికి జామకాయ ఆరోగ్య కరంగా ఉన్నప్పటికీ తెంపి చూస్తే లోపల ఎర్రపురుగులు రెక్కల పురుగులు దర్శనమిస్తాయి. విప్పగానే జామకాయ దుర్గంధాన్ని వెదజల్లుతోంది.గ్రామ తోటలను కౌలుకు తీసుకున్న రైతులు ఏడాది పాటు పొలం పనులు నిర్వహించాల్సి ఉంటుంది. మొదట జామ కొమ్మలను నరికి ఆకులు తెంపాల్సింది. తెంపిన తర్వాత చిగురుటకు వస్తుంది.ఈసారి కురిసిన భారీ వర్షాలకు ఆకు రావడం లేదు. ముఖ్యంగా జామకాయలపై రెడ్ కాటన్ బగ్ అనే వైరస్ సోకుతుంది. దీంతో మామిడి తోట మొత్తం కుల్లారి పోతుంది. కొమ్మ వెళ్లిన తర్వాత చిగురు రావడం లేదు. జింకు న్యూట్రిషన్ వంటి సమస్యల వల్ల ఫోటోలు ఈసారి దిగుబడి ఇవ్వడం లేదు.ఎకరం జామ తోట 15 టన్నుల దిగుబడి రావల్సింది.తోటలో 12 నెలలు పనిచేసిన ఎకరాకు దిగుబడి 10 కేజీలు కూడా రావడం లేదు. తిమ్మాజీపేట మండలం ఆవంచలో కౌలు రైతు రమణ ఎకరా లక్ష రూపాయలు పెట్టి ఎనిమిది ఎకరాలను కౌలుకు తీసుకున్నారు.మరో 50 వేల పెట్టుబడి అయింది. మొత్తం 12 లక్షల ఖర్చు వచ్చింది. దిగుబడి చూస్తే 12వేల కూడా రాలేదని రైతులు తెలిపారు.

12 లక్షల పెట్టుబడి పెట్టాను

జామ తోటల సాగు వల్ల ఇప్పటికే 12 లక్షల ఖర్చు పెట్టాను.ఎనిమిది లక్షలు ఖర్చుపెట్టి ఈయన ఎకరాల జామ తోటను లీజుకు తీసుకున్నారు. 12 నెలలు కష్టపడి సాగు చేశా.కటింగ్ చేసిన చిగురు ఆకు రావడం లేదు

తిమ్మాజీపేట మండలం ఆవంచ రైతులు

ఉద్యానవనాలను తొలగిస్తున్న రైతులు

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పండ్ల తోటలు. లక్ష 12 వేల ఎకరాలున్నాయి.జామ మామిడి బొప్పాయి నిమ్మ దానిమ్మ అధికంగా ఉన్నాయి. జామ 15 వేల ఎకరాల తోటలు ఉన్నాయి. 75 వేల ఉన్న మామిడి తోటలలో ఇప్పటికే 10 వేల ఎకరాలను తొలగించారు. ఇంకా మరి కొన్ని తోటలో తొలగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. గతంలో జామ కోటలు ఆశించిన స్థాయిలో దిగుబడి వచ్చేది. ఈ తోటలపై పురుగు ఆశించేది కాదు తాజాగా వస్తున్న వైరస్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశాలు ఉన్నాయి.

ఉద్యానవన రైతులను ఆదుకోవాలి

అకాల వర్షాలు రెడ్ కాటన్ బగువల్ల జామ రైతులు తీవ్రంగా నష్టపోయారు.ఎకరాకు లక్షన్నరకు పైగా ఖర్చు పెట్టారు.దిగుబడి రావడం లేదు.కౌలుకు తీసుకున్న రైతులు భారీగా నష్టపోతున్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కౌలు రైతులను ఆదుకోవాలి.

సి బాల్‌రెడ్డి ,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు
నాగర్ కర్నూల్

రైతుల సమస్యల పైన సీపీఐ(ఎం) పోరాటం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు

నవతెలంగాణ-మహబూబ్ నగర్



రైతుల సమస్యల పైన పోరాటాలు, కార్మికులు కార్మికులు, పేదల కోసమే సీపీఐ(ఎం) నిరంతరం పోరాటం చేస్తోందని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏ లక్ష్మయ్య అన్నారు. సోమవారం హన్వాడ మండలం కంకర శాఖ మహాసభ పెంటయ్య అధ్యక్షతన జరిగింది. సభ ప్రారంభం కంటే ముందు, సీతారాం ఏచూరి, లక్ష్మీ దేవమ్మ చిత్ర పటాలకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఐ(ఎం) పేదలు కష్టజీవులు కార్మికులు, రైతుల సమస్యల పైన నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు.. ప్రజల్ని పోరాటంలోకి తీసుకురావాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయ కుండా,ప్రజలపై భారాలు మోపుతూ, ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని ఆరోపించారు. సీతారాం ఏచూరి, లక్ష్మీ దేవమ్మలు, ప్రజా సమస్యల పైన పనిచేశారని గుర్తుచేశారు. వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవడానికి మనమంతా కంకణ బద్ధులై పని చేయాలన్నారు.రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పని చేయాలన్నారు. ఇప్పటి నుంచే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాములు, ఎల్లప్ప, వెంకటయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

పోలేపల్లి పంచాయితీ లో రికార్డుల టాంపరింగ్

- కొత్త సెక్రటరీ కి రెండు నెలలైనా రికార్డులు అప్పగించని పాత సెక్రటరీ
- అనుమానం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి
- ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోని అధికారులు

నవతెలంగాణ- జడ్చర్ల



జడ్చర్ల మండలం లోని పోలేపల్లి పంచాయితీలో రికార్డులు టాంపరింగ్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని సోమవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. జిల్లాలోనే అత్యంత కీలకమైన ఈ పంచాయితీ లో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆరోపించారు. ఈ ఉదంతం వివరాల్లోకి వెళ్తే, పోలేపల్లి పంచాయితీ సెక్రటరీగా శివప్రసాద్ గత ప్రభుత్వ హయాంలో దాదాపు నాలుగున్నర ఏళ్ల పాటు పని చేశారు.ఆయన సెక్రటరీ గా కొనసాగిన కాలం లో పంచాయతీ లో కోట్లాది రూపాయల లావాదేవీలు జరిగాయి. వీటిలో అక్రమాలు చోటు చేసుకున్నాయనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే శివప్రసాద్ ను పోలేపల్లి నుంచి బదిలీ చేసి ఆయన స్థానంలో లక్ష్మీ నారాయణ ను సెక్రటరీ గా నియమించగా ఆయన పోలేపల్లి పంచాయితీ సెక్రటరీ గా గత జూలై నెల 20 వ తేదీన బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొత్త సెక్రటరీ బాధ్యతలు చేపట్టిన వెంటనే పాత సెక్రటరీ పంచాయతీ కి సంబంధించిన రికార్డులు అన్నింటినీ కొత్త సెక్రటరీ కి అప్పగించాలసి ఉండగా శివప్రసాద్ ఇప్పటి వరకూ ఆయనకు రికార్డులు అప్పగించలేదు. ఈ విషయం గా లక్ష్మీ నారాయణ జిల్లా పంచాయతీ అధికారి ఫిర్యాదు చేసినా రికార్డుల అప్పగింతకు ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. తాను కూడా ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని జడ్చర్ల ఎంపీడీవోకు చెప్పినా ఇప్పటి దాకా ఎంపీడీవో కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.ఈ వ్యవహారంలో ఎంపీడీవో స్పందించకపోతే ఆయనపై కూడా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని చెప్పారు. పోలేపల్లి పంచాయితీ లో గత నాలుగున్నర ఏళ్ల కాలంలో 6కోట్ల దాకా ఆర్థిక లావాదేవీలు జరగ్గా వాటిలో అక్రమాలు జరిగినట్లు తనకు ఫిర్యాదులు అందాయని వెల్లడించారు. గతంలో జరిగిన అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి రికార్డులను టాంపరింగ్ చేయడానికే రికార్డులను కొత్త సెక్రటరీ కి ఇవ్వడం లేదని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా పోలేపల్లి పంచాయితీ రికార్డులు కొత్త సెక్రటరీ కి అప్పగించడానికి సంబంధిత అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అనిరుధ్ డిమాండ్ చేశారు.

చట్టం తన పని తను చేస్తోంది

- నియంత్రుత్వం నుంచి ప్రజాపాలనలోకి
- అధికారులకు స్వేచ్ఛ... పాలనలో పారదర్శకత
- ఇచ్చిన హామీలను 100 శాతం అమలు చేస్తాం
- మాఫియాల నుంచి భూ కబ్జాలను విడిపిస్తాం : మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి.



తెలంగాణ ఏర్పడిన 10 ఏళ్ల తర్వాత తెలంగాణలో ప్రజాపాలన కొనసాగుతోంది. నియంత్రుత్వం నుంచి ఇప్పుడిప్పుడే రాష్ట్ర ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు.ప్రభుత్వం చేసిన నిర్ణయాలను అమలు చేయడంలో అధికారులకు స్వేచ్ఛ ఇచ్చాం.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను 100 శాతం అమలు చేసి తీరుతాం.నిజమైన లబ్ధిదారులు ఎటువంటి బెంగ పెట్టుకోవాల్సిన పని లేదు. వారికి ఎటువంటి అన్యాయం జరగదు.ముఖ్యంగా చెరువులు, ప్రభుత్వ భూములను అక్రమించుకున్న కబ్జాదారుల నుంచి భూములను విడిపించి ప్రజలకు ఉపయోగపడే హాస్టల్స్,ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పార్కులు, ఇతర అవసరాల కోసం ఉపయోగిస్తామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.ఆయన నవతెలంగాణ ప్రతినిధి బృందంతో ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నవతెలంగాణ:ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దనాల అమలులో విఫలం అయ్యారనే విమర్శలున్నాయి కదా మీరేమంటారు ?

యెన్నం : ఎన్నికలకు ముందు మేము ఇచ్చిన వాగ్దాలను 100 శాతం అమలు చేసి తీరుతాం. దేశంలోనే ఏ రాష్ట్రం అమలు చేయని రెండు లక్షల రుణమాఫిని ఇప్పటికే పూర్తి చేశాం. ఇంకా కొంత మందికి వివిధ కారణాల రీత్యా రుణమాఫీ కాలేదు.వీటిని పరిష్కారం చేయడానికి కలెక్టరేట్ రేట్‌లో ఒక సెల్ ఏర్పాటు చేశాం.ఎవరు ఎలాంటి దిగులు చెందవద్దు. మాది ప్రజాప్రభుత్వం పేదలను విస్మరించడం మా అభిమతం కాదు.

నవతెలంగాణ : మిగితా పథకాల సంగతేంటి ?

యెన్నం : ఎన్నికలలో విజయం సాధించి అధికారం చేపట్టిన మొదటిరోజే ఆర్టీసీలో మహిళలకు ఉచితప్రయాణం,భీమాపథకాన్ని వర్తింప చేశాం.మేము ఇచ్చిన ఆరుగ్యారంటీలను అమలు చేసికాంగ్రెస్ చిత్తశుద్ధిని నిరూపించుకుంటుంది.

నవతెలంగాణ : భూకబ్జా దారులపై మీరు ఎటువంటి చర్యలు తీసుకోనున్నారు ?

యెన్నం: భూ కబ్జాదారులపై ఎటువంటి దయా దాక్షిణ్యాలు చూపం. ముఖ్యంగా ఇప్పటికే 523 సర్వే నెంబరులో కూల్చివేతలు మొదలుపెట్టాం. మును ముందు పెద్దచెరువు అక్రమించికున్న వారి భవనాలు సైతం కూల్చివేస్తాం. పేదలకు అన్యాయం జరగనివ్వం.ఎక్కడైనా పేదలు నిర్వాసి తులు అయినట్లు తెలిస్తే..వారిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుంది.

నవతులంగాణ:అధికారులలో అలసత్వం వచ్చిందన్న విమర్శలు వస్తున్నాయి.మీరు ప్రజలకు అందుబాటులో ఉంటలేరన్న విమర్శలు వస్తున్నాయి కదా మీరేమంటారు.

యెన్నం : అధికారులకు పూర్తి స్వేచ్ఛ కల్పించాం.ఎవరి పనులు వారు చేయాలి.నేను హైదరాబాద్‌లో కొంత సమయం వెచ్చించాల్సిందే. అక్క నిధులు తీసుకరావడంతో పాటు అనేక నిర్ణయాలు చేయాల్సింది. ముఖ్యంగా స్కిల్ డెవలప్‌మెంటు యూనివర్సిటీ వంటివి రావాలంటే అనేక దఫాలుగా చర్చలు చేయాల్సింది. అందులో మన అభిప్రాయాలు వెల్లడి చేయాలి కదా... అనేక విషయాలలో సీఎంను కలవాల్సింది. అందుకే కొంత ప్రజలకు దూరంగా ఉండాల్సి వస్తోంది. అయినా.. ఎక్కడ పనులు ఆగినట్లు నాకు సమాచారం లేదు.

నవతెలంగాణ: గతపాలకులు అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు తెలుస్తోంది నిజమేనా.. ?

యెన్నం : నిజమే.. పాలకుల నియంత్రుత్వ పోకడ వల్ల అధికారులు భయం భయంగా ఉండేవారు. ఇప్పుడు వారికి స్వేచ్ఛ వచ్చింది. ఏ పథకం చూసినా అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయి.ముఖ్యంగా డబల్‌బెడ్ రూముల విషయంలో నాయకులు దందాలు నడిపారు.కొందరు అధికారులు సైతం అవినీతి పాల్పడినట్లు తెలుస్తోంది. మా పాలనలో అలా జరగనివ్వం.

నవతెలంగాణ :మీకు మంత్రి పదవి వస్తుందన్న ప్రచారం ఉంది నిజమేనా...

యెన్నం : నాకు తెలవదు. మంత్రి పదవుల కోసం నేను ఎప్పుడు ఆశపడలేదు. ప్రజలు నాకు ఎమ్మెల్యేగా అశీర్వదించారు. ముందు ముందు ఇంకా ఏమి జరుగుతుందో చూడాలి. నేను పాలకుడిగా కాదు సేవకుడిగా పనిచేయడానికే ఇష్టపడతాను.

నవతెలంగాణ : మీ లక్ష్యం ఏమిటి ?

యెన్నం : తెలంగాణ వచ్చి పదేండ్లు కావస్తోంది. ఇంకా తెలంగాణ స్వరాష్ట్ర ఫలాలు లబ్ధిదారులకు అందలేదు.రాష్ట్రలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తెలంగాణ పునర్నిర్మాణం కోసం పనిచేస్తున్నాం. ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దేపనిలో ఉన్నాం. మా ప్రభుత్వం దీర్ఘకాలిక అభివృద్ధికోసం కృషి చేస్తున్నాం. ప్రజలు దినికి సహకరించాలి.

ఎర్రవల్ల రాములకు డాక్టరేట్



నవతెలంగాణ- మహమ్మదాబాద్

మహమ్మదాబాద్ మండల కేంద్రానికి చెందిన ఎర్రవల్ల రాములు నియోజకవర్గంలో అనేక సామాజిక సేవలు చేయడంతో ఈ నెల రెండున చెన్నైలో భారతీయ విద్యాభవన్‌లో జరిగిన గ్లోబల్ హ్యూమన్ ఫీస్ యూనివర్సిటీలో గౌరవ డాక్టరేట్ సత్కరించారు. డాక్టరేట్ వచ్చిన సందర్భంగా ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ గెస్ట్‌హౌస్ లో సన్మానం సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గౌలి వీరు, మాజీ సర్పంచ్ కొండ బాలయ్య,శంకర్ పటేల్,సర్వేర్ గోపాల్, అడ్వకేట్ హడమ్స్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పవన్ కుమార్ పాల్గొన్నారు.

నేడు ప్రజా పాలన దినోత్సవం

నవతెలంగాణ-మహబూబ్‌నగర్

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 17న ,ఉదయం 10 గంటలకు పాలకొండ సమీపంలో ఉన్న సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్, సాంస్కృతిక ,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా మంత్రి ఉదయం 9:15 నిమిషాలకు ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద ఉన్న అమరవీరుల స్మారక స్థూపానికి పుష్పగుచ్ఛాలతో నివాళులర్పిస్తారని తెలిపారు. అనంతరం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయం చేరుకొని అక్కడ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు.అనంతరం జిల్లా ప్రజలనుద్దేశించి ముఖ్య అతిథి సందేశం ఉంటుందన్నారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, స్టాల్స్ సందర్శన ఉంటాయని ఆమె తెలిపారు.

హాస్టల్ వాచ్‌మెన్ పై యువకులు దాడి

నవతెలంగాణ- మహమ్మదాబాద్

హాస్టల్ వాచ్మెన్ పై యువకులు దాడి చేసిన ఘటన మహమ్మదాబాద్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది.ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో ఎస్సీ బాలికల హాస్టల్ లోకి ఇద్దరు యువకులు అజయ్,పవన్ కుమార్అనే యువకులు రాత్రి సమయంలో అక్రమంగా ప్రవేశించారు.వాచ్‌మెన్ అర్ధరాత్రి ఎందుకు హాస్టల్ లోకి వచ్చారని యువకుల్ని అడగగా ఆమెపై దాడి చేసి ఆమెను తోసేశారు.వెంటనే సాయికుమార్ అనే యువకుడు వచ్చి వాచ్‌మెన్‌ను దుర్భాషలాడి ఆమెను బెదిరింపులకు గురి చేశారు.వాచ్‌మెన్ మహేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అప్పుల బాధతో యువకుడి మృతి

నవ తెలంగాణ-గండీడ్

అప్పుల బాధతో ఓ యువకుడు పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండలంలోని పగిడ్యాల గ్రామంలో సోమవారం చోటు చేసు కున్నది. మహమ్మదాబాద్ ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. పగిడ్యాల కి చెందిన వడ్డే నర్సిములు ఆటో నడిపిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. 4నెలల క్రితం తెచ్చుకున్న ఆటో ఫైనాన్స్ ,ఇంటి అప్పు తీర్చలేక మనస్థాపానికి గురై శనివారం ఇంటి వద్దనే పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు మహబూబ్‌నగర్ ఆస్పత్రికి తరలి ంచారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి తరలి ంచారు. అక్కడచికిత్స పొందు తూ సోమవారం మృతి చెందాడని మృతుని చిన్నాన్న వడ్డేకృష్ణయ్య ఫిర్యాదు చేశారని తెలిపారు.చిన్నాన్న వడ్డేకృష్ణయ్య మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుఎస్సై తెలిపారు.

గణేష్ నిమజ్జనంలో అప్రమత్తంగా ఉండాలి

• మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్



నవతెలంగాణ-వనపర్తి రూరల్

వినాయక నిమజ్జన వేడుకల్లో అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ మండపాల నిర్వాహకులకు సూచించారు. ఆదివారం రాత్రి ఆయన పట్టణంలోని వినాయకులను నిమజ్జనం చేయనున్న చెరువల వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జన శోభా యాత్రలో భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చూడాలన్నారు. శోభాయాత్రలో విద్యుత్ తీగలను గమనిస్తూ వాహనాలను తరలించాలని, పోలీసులు, మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

కులగణన చేసి రిజర్వేషన్లు అమలు చేయాలి

నవతెలంగాణ- వీపనగండ్ల



కులగణన చేసి బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని చిన్నంబావి మండల బీసీ నాయకుడు డేగ శేఖర్‌యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ ద్వారా ఉన్నత కులాల్లో ఆర్థికంగా వెనుకబాటు ఆధారంగా విద్యా, ఉద్యోగాలో 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారని, సమాజంలో 5 శాతం ఉన్నవారికి 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వటం దుర్మార్గమన్నారు. 55శాతం ఉన్న బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు ఉన్నాయన్నారు. జనాభా ధమాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. బీసీ కులగణన చేసి ఈడబ్ల్యూఎస్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునఃపరిశీలన చేయాలన్నారు. చట్టసభల్లో అగ్రవర్ణ కులాల వారు ఉన్నంతకాలం బీసీలకు న్యాయం జరగదన్నారు. ఓట్లు వేసేటప్పుడు బీసీలు అది గమనించాలన్నారు.

అమరుల స్ఫూర్తితో ముందుకు సాగాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్
• ఘనంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు
• అమరవీరులకు ఘన నివాళులు



తెల్లరాళ్లపల్లి తండాలో మాట్లాడుతున్న జబ్బార్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బాల్యానాయక్

నవతెలంగాణ - పాన్‌గల్

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ముందుకు సాగాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పాన్‌గల్ మండలం తెల్లరాళ్లపల్లి తండాలో సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జబ్బార్ హాజరై పార్టీ మండల కార్యదర్శి బాల్యానాయక్, కార్యకర్తలతో కలిసి తెలంగాణ పోరాట అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో 4,500 మంది అమరులయ్యారన్నారు. ఈ పోరాట ఫలితంగా ఎర్ర జెండా ఆధ్వర్యంలో పది లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంపిణీ చేశారన్నారు. ఆనాటి ఆనాటి నుండి నేటి వరకు పేద ప్రజలు, రైతులు, కార్మికుల సంక్షేమం కోసం ఎర్రజెండా ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. మతతత్వ బీజేపీ తెలంగాణ సాయుధ పోరాటాన్ని పక్కదోవ పట్టించేందుకు చూస్తోందన్నారు. పేదల ప్రజల కోసం ఆరోజు ఎర్రజెండా నాయకత్వంలో మల్లుస్వరాజ్యం, భీమిరెడ్డి, నరసింహారెడ్డి, ఆదినారాయణరెడ్డి, ధర్మభిక్షం, పుచ్చలపల్లి సుందరయ్య, దొడ్డి కుమ్మరయ్య పోరాటానికి నాయకత్వం వహించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు జమలయ్య, పార్టీ గ్రామ కార్యదర్శి సోమ్లా, నాయకులు బాలు నాయక్, కృష్ణనాయక్, రవినాయక్, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు చిట్టెమ్మ, అనిత, మాజీ సర్పంచ్ శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తిలో...

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సోమవారం గంధం మదన్ అధ్యక్షతన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షిక సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి డి.కురుమయ్య హాజరయ్యారు. ముందుగా కామ్రేడ్ ఏచూరి సీతారాం, కామ్రేడ్ ఎస్ఎస్ లక్ష్మీదేవమ్మలకు సంతాపం ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, నైజాం నిరంకుశ పాలన, దేశ్‌ముఖ్ ,జమీందార్ పటేల్, పట్వారిల దోపిడీకి వ్యతిరేకంగా సాగిందన్నారు. ఈ పోరాటంలో 4500 మంది అమరులయ్యారన్నారు. ఇప్పుడు మతోన్మాదం, కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటమే తెలంగాణ సాయుధ పోరాట అమరులకు మనం ఇచ్చే నిజమైన నివాళులన్నారు. నిజాంపాలనకు, భూస్వాములు, దొరలకు వ్యతిరేకంగా సాగిన పోరాటాన్ని నేడు బీజేపీ ముస్లింలకు హిందువులకు మధ్య జరిగిన ఘర్షణగా చిత్రీకరిస్తున్నారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం అనంతరం ఎర్రజెండా ఆధ్వర్యంలో 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచారన్నారు. నాడు కాంగ్రెస్ పార్టీ భూస్వాములకు అండగా నిలిచిందని ఈ పోరాటంలో బీజేపీ ఊసే లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు పరమేశ్వరాచారి, ఉమా, నాయకులు జి.బాలరాజు, నందిమల్ల రాములు, జి.బాలస్వామి, ఎం.మన్యం, అరుణ్ కుమార్, జి.రాబర్ట్, డి.దేవరాజు, జి.రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

పాన్‌గల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం పానగల్ మండలం తెల్లరాళ్లపల్లి తండాలో సీపీఎం గ్రామ శాఖ మూడవ మహాసభ ఆనంద్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా జబ్బార్, పాన్‌గల్ మండల కార్యదర్శి ఎం.బాల్యానాయక్ హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు జములయ్య, మండల నాయకులు సోమ్లానాయక్, రవి నాయక్, తులంరాం, బాబు నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ బిలియన్ నాయక్, గ్రామ కార్యదర్శి సోమ్లా నాయక్, ఆనంద్ కుమార్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



తెల్లరాళ్లపల్లి తండాలో వారోత్సవాల్లో నృత్యం చేస్తున్న గిరిజన మహిళలు



వనపర్తిలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు

తరాలు మారినా మారని గిరిజనుల బతుకులు

• తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు



గిరిజనుల భూములను పరిశీలిస్తున్న నాయకులు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

తరాలు మారినా భూపట్టాలు రాక గిరిజనుల బతుకులు మారడం లేదని తెలంగాణ రైతుల సంఘాల వనపర్తి జిల్లా బృందం అన్నారు. సోమవారం ఖిల్లాగణపురం మండలం కర్నెతండా, మామిడిమాడ వెనికి తండా, ముందరి తండాలను తెలంగాణ రైతుల సంఘాల వనపర్తి జిల్లా బృందం సందర్శించింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘాల వనపర్తి జిల్లా బృందం అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, ఎస్.రాజు, ఎం.ఆంజనేయులు, ఎస్.అజయ్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి మాట్లాడుతూ ఈ తండాల్లో 780 గిరిజన కుటుంబాలు ఉన్నాయని తండాల చుట్టు పక్కల ఉన్న దాదాపు 463 ఎకరాల భూములను ఐదు తరాల నుంచి సాగు చేస్తున్నారన్నారు. కానీ వారికి నేటికీ భూముల పట్టాలు ఇవ్వలేదన్నారు. నాటి జాగీర్, జమీందారులు గిరిజనులు చేస్తున్న సారవంతమైన భూములపై కన్నేసి దున్నేవాడికి పట్టాలు ఇచ్చేస్తున్న సందర్భాన్ని ఉపయోగించుకొని జాగిర్దారులే సాగు చేస్తున్నట్లు పట్టాలు పొందారన్నారు. ఈ మధ్య సీలింగ్ చట్టాలు, భూదాన పంపక కార్యక్రమం వచ్చినా భూస్వాముల పేర్లపై ఉన్న 463 ఎకరాల సీలింగ్ చట్టాన్ని వర్తింప చేయక పోవడంతో తరాలుగా సాగు చేస్తున్న గిరిజనలకు పట్టాలు రాలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోని ప్రజా ప్రభుత్వం వెంటనే గిరిజనులకు భూపట్టాలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే గిరిజనులను సమీకరించి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి

నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోందని ప్రాజెక్టు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సూరిబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోని నాలుగు యూనిట్లలో 175.454 బిలియన్ యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. కాగా ప్రియదర్శని జూరాల ప్రాజెక్టులో వరద ఉధృతి తగ్గడంతో ఒక యూనిట్ లో విద్యుత్ ఉత్పత్తి నిలిపి వేసినట్లు తెలిపార. అదే విధంగా లోయర్ జూరాల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో ఐదు యూనిట్లలో 147.580 మిలియన్ యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి కొనసాగించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇక్కడ కూడా వరద ఉధృతి తక్కువ కావడంతో ఒక యూనిట్‌లో విద్యుత్ ఉత్పత్తి నిలిపి వేసినట్లు ఆయన తెలిపారు.

బాధితకుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ



మృతుడి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణ-వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని మూడో వార్డు మైనార్టీ నాయకుడు ఫజల్ సోదరుడు అఫ్సర్ గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నందిమల్ల అశోక్ సదుర్ల రమేష్, జోహాబ్, రాము అస్లం, ముద్దుసార్, ఖలీల్, తోట శ్రీను, నసీం ఖాన్ ఉన్నారు.

ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే : సీపీఐ



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఐ జిల్లా కార్యదర్శి కె.విజయరాములు అన్నారు. సోమవారం రేవల్లి మండలం తలుపునూరులో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అరుణ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ సాయుధ పోరాట యోధుల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించార. ఈ సందర్భంగా మాట్లాడుతూ 70 ఏళ్ల క్రితం నిజాం నవాబు, రజాకర్ల, భూస్వాముల, పీడనలో నలిగిపోతున్న తెలంగాణ ప్రజలలో చైతన్యం రగిలించింది కమ్యూనిస్టులేనన్నారు. వారే తెలంగాణ భారత దేశంలో విలీనానికి కారకులయ్యారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించినా పాలకుల వైఫల్యం వల్ల అమరుల ఆశయాలు నెరవేరలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్రయ్య, కె.శ్రీరామ్, జి.రమేష్, గోపాల కృష్ణ, కుతుబ్, మహేష్, లక్ష్మీనారాయణ, తిరుపతయ్య పాల్గొన్నారు.

ఆధునిక పరికరాలు వినియోగించాలి: ఎమ్మెల్యే

నవతెలంగాణ -పెబ్బేరు



షోరూంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

వ్యవసాయ రంగంలో ఆధునికి పరికరాలను వినియోగించి అధిక దిగుబడులు పొందాలని ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి అన్నారు. పెబ్బేరులో ఏర్పాటు చేసిన హార్వెస్టర్ షోరూంను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో షాప్ నిర్వాహకులు యుగంధర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయ కులు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ

పెబ్బేరు పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సదానంద రెడ్డి ఇటీవల కంటి శస్త్రచికిత్స చేసుకోగా సోమవారం పెబ్బేరుకు వచ్చిన ఎమ్మెల్యే ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. అలాగే ఎమ్మెల్యే తన వ్యక్తిగత గన్‌మెన్ రాఘవేందర్ గౌడ్ ఇంట్లో జరిగిన శుభకార్యంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పండగలు మతసామరస్యానికి ప్రతీకలు: ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

పండగలు మతసామరస్యానికి ప్రతీకలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. సోమవారం మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా గాంధీ చౌక్‌లోని మజీద్‌లో ఆయన ముస్లింను కలిసి మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన సాంస్కృతి సాంప్రదాయాలకు ఆనవాలైన పండుగలు నిర్వహించుకోవడం వల్ల మనుషుల మధ్య ఐక్యత నెల కొంటుందన్నారు. అనంతరం ముస్లింలు కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ చందర్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య,అబు బాకర్, బిన్ మహమ్మద్, అబ్బు, కాసిం, లక్కాకుల సతీష్, కౌన్సిలర్లు బి.వెంకటేశ్వర్లు, సుమిత్ర యాదగిరి, ఎల్ఐసి కృష్ణ, భాషా నాయక్, నక్క రాములు, లక్ష్మి రవి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు



ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే

పెబ్బేరు: పట్టణంలో సోమవారం ముస్లింలు మహమ్మద్ ప్రవక్త జయంతి (మిలాద్ ఉన్ నబీ)ని ఘనంగా జరుపుకొన్నారు. ఈసందర్భంగా జమే మస్జీద్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జమే మస్జీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి.అఫ్సర్ మాట్లాడుతూ ప్రపంచ శాంతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రవక్త సందేశాలు మానవాళికి అవసరమన్నారు. మానవులందరు కుల మతాలకతీతంగా సోదర భావంతో కలిసి మెలసి జీవనం గడపాలని ప్రవక్త బోధించారని వివ రించారు. ఈ కార్యక్రమంలో మజీద్, హారున్ రషీద్, ఉమర్, యూత్ సభ్యులు బద్రుద్దీన్, అతీఖ్ పాష, అసద్, సల్మాన్, అఫ్జల్, గౌస్, ఫక్రు తదితరులు పాల్గొన్నారు.

మదనాపురంలో..

మదనాపురం: మండల కేంద్రంతో పాటు దుప్పల్లి, కొన్నూరు తదితర గ్రామాల్లో ముస్లింలు మిలాద్ ఉన్ నబి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా వాడవాడల్లో ర్యాలీలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఖాజా మైనొద్దిన్, అంజద్ అలీ, గ్రామ సంఘం ప్రెసిడెంట్ గూడూష, వైస్ ప్రెసిడెంట్ బాలేమియా, చాంద్‌పాషా, అజీజ్, కాజా, జాంగిర్, చోటే మియా, మౌలు, గ్రామ పెద్దలు, యువజన సంఘ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి తరలిన మట్టి గణనాథుడు



నవతెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రంలోని పెద్దలు ఏర్పాటుచేసిన మట్టి వినాయకుడు సోమవారం ని మజ్జనానికి తరిలాడు. ఆంజనేయ ఆలయం వద్ద గ్రామ పెద్దలు ఏర్పాటు చేసిన గణనాథుడికి నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేసి నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా పట్టణంలో శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. శోభా యాత్రలో మహిళలు సాంప్రదాయ కోలాటం, పురుషుల అడుగుల భజన చేస్తూ పట్టణ వాసు లను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకు లు మాట్లాడుతూ ప్రతి ఏడాది భక్తి శ్రద్ధలతో వినా యక ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే పట్టణంలోని పలు వినాయక మండపాల వద్ద దాతలు దాతలు అన్నదాన కార్యక్రమాలు నిర్వ హించారు. అన్నదాన కార్యక్రమాల్లో కుటుంబ సమేతంగా ప్రజలు పాల్గొని వినాయక ఉత్సవాలను విజయవంతంగా కొనసాగిస్తున్నారు.



నేడు ఆహ్వాన సంఘం ఏర్పాటు

నవతెలంగాణ-వీపనగండ్ల

సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ వీపనగండ్లలో మంగళవారం ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయనున్నట్లు పార్టీ మండల కార్యదర్శి బాల్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి సభ్యులు జాన్‌వెస్లీ, జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్, జిల్లా నాయకులు హాజరవుతారని, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

19న టార్గెట్‌బాల్ క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ-పెబ్బేరు

మహబూబ్‌నగర్ జిల్లాలోని కొయిల్‌కొండ ప్రభుత్వం జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఈనెల 19న టార్గెట్ బాల్ ఉమ్మడి జిల్లా జూనియర్ జట్టు ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా సంయుక్త కార్యదర్శి, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఉమా శంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ బోనఫైడ్, బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, కుల ధ్రువీకరణ పత్రంతో ఉదయం 10 గంటల లోపు హాజరుకావాలని పేర్కొన్నారు.

వీపనగండ్ల ఎస్సైకి సన్మానం



ఎస్సైని సన్మానం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ- వీపనగండ్ల

వీపనగండ్ల మండల ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రాణిని సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ గోదాల బీరయ్య యాదవ్, నాయకులు వైయస్ వెంకటయ్య, వెంకటరెడ్డి, సుబ్రహ్మణ్య చారి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు శ్రీనివాసులు, మీసాల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు, జూపల్లి యువసేన నాయకులు గోపాల్ నాయక్, రామ్‌చందర్‌నాయక్, శివనాయక్, గోపినాయక్ రైతుబంధు మండల మాజీ అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, పాన్‌గల్ సింగిల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్, మండల సీనియర్ నాయకులు బొల్లారం సుదర్శన్ రెడ్డి, వెంకట రాజయ్య, రఘునాథ్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, బత్తుల, యాదయ్య, కావలి మహేష్, పాపయ్య, కుమ్మరి వెంకటస్వామి, గోపాల్ నాయక్, పాము రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన శ్రీరామాంజనేయ యూత్ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా సోమవారం రాత్రి బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపంవద్ద అన్నదాన కార్యక్రమం, భజన పోటీ కార్యక్రమానికి ఎస్సైని ఆహ్వానించారు.

న్యాయమైన పోరాటాన్ని సుప్రీం కోర్టు గుర్తించింది

• ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కురుమూర్తి

నవతెలంగాణ-మదనాపురం

ఎమ్మార్పీఎస్ న్యాయమైన పోరాటాన్ని సుప్రీం కోర్టు గుర్తించిందని టీఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దుప్పల్లి కురుమూర్తి అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో సోమవారం రాయికంటి రాందాస్, సింగిరెడ్డి పరమేష్ నాయకత్వంలో నిర్వహించబోతున్న ధర్మం గెలిచిన సభ కరపత్రాలను మండల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు ద్వారా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణకు అనుమతి లభించడం హర్షనీయమన్నారు. ఈ విజయాన్ని సాధించడం కోసం ఎంతోమంది మాదిగ అమరవీరులు ప్రాణ త్యాగాలను చేశారన్నారు. మాదిగ అమరవీరులకు ఉద్యమాభి వందనాలు చెల్లిస్తూ అభినందన సభ ఈ నెల 24వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళా భవన్‌లో నిర్వహించే ధర్మం గెలిచిన సభకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దుప్పల్లి కురుమూర్తి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాగితాల తిరుపతి రెడ్డి, వడ్డెర సంఘం నాయకులు వడ్డే కృష్ణ, గౌడ సంఘం నాయకులు మహ దేవన్ గౌడ్, జిల్లా మైనార్టీ నాయకులు ఖాజమైనోద్దీన్, సాయిబాబా, యువజన నాయకులు మహేష్ ఖాజారాం, నరేష్ నాయక్, మధు, నాగేందర్, రాజు, పరశురాం, వినోద్, వరుణ్, జి.రాజు, మహేష్, నాగరాజ, సునీల్, అల్లి బాబు, రాజు, హరి తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | సెప్టెంబర్ 17, 2024 | www.navatelangana.com

ఆరు గ్యారెంటీలకు మంగళం పలికారు.

- పంప్ హౌస్ మునుగుటకు ప్రభుత్వ వైఫల్యమే కారణం
- మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి

నవతెలంగాణ- నాగర్ కర్నూల్ రూరల్



కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చి, ఇప్పుడు వాటికి మంగళం పలికారని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రి డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు కావస్తున్న ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమయ్యారని, పేరుకు మాత్రం ప్రజాపాలన అంటూ ప్రజలను మోసం చేయడం తప్ప పరిపాలన పై అవగాహన లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నేడు పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్ట్ పంపు హౌస్ నీట మునిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రా కూల్చివేతలను సమర్థిస్తున్నానని, కానీ పేదల ఇండ్లు కూల్చేస్తున్నారని వారిని ప్రభుత్వం ఆదుకొని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ అనుచరులు జిల్లాలో అక్రమ ఇసుక దందా నడిపిస్తున్నారని, వారి కనుసన్నల్లోనే ఈ దందా నడుస్తుందని ఆరోపించారు. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యేకు 50 ఏళ్ల ఉన్నాయని, ఆయన చిన్నపిల్లోడేమో అనుకున్నానని, తనకన్నా 20 ఏళ్లు మాత్రమే చిన్నోడని సెటర్లు వేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఎక్కడ చూసిన పంట నష్టం జరిగిందని వెంటనే నష్ట పరిహారం అందజేయాలని నాగం జనార్దన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

అలంపూర్ కమలమ్మకు ఘన నివాళి



కొల్లాపూర్‌రూరల్ : కొల్లాపూర్ మండలం యన్మన్ బెట్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సురేందర్ రావు మాతృమూర్తి కమలమ్మ నిన్న రాత్రి మరణి ంచారు. విషయం తెలిసి నేడు వారి స్వగృహం యన్మన్ బెట్ల లో కమలమ్మ పార్థిహ దేహానికి పూలమాల తో నివాళులార్పించారు. తదనంతరం కమలమ్మ అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ,వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబ సభులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాజీ ప్రజా ప్రతినిధులు ,గ్రామ ప్రజలు ఉన్నారు

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండల పరిధిలో గల ఎన్మన్ బెట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అలంపూర్ సురేందర్ రావు గారి మాతృమూర్తి కమలమ్మ నిన్న రాత్రి అకాల మరణం చెందారు. నేడు విషయం తెలుసుకున్న యన్మన్ బెట్ల గ్రామ సీపీఐ(ఎం) కార్యదర్శి జల్లాపురం సురేందర్ వారి ఇంటి వద్దకు వెళ్లి వారి మాతృమూర్తి కమలమ్మ భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు

క్రిమిసంహారక మందు తాగి వృద్ధుడి ఆత్మహత్య

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండల పరిధిలోని బుద్ధ సముద్రం గ్రామానికి చెందిన చెరుకుల నారాయణ గౌడ్ (70) ఆత్మహత్య పాల్పడ్డాడు. ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అతనికి ఒక కుమారుడు ఒక కుమార్తె సంతానం ఉన్నారని కుమారుడు పదేళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో అకస్మాత్తుగా మృతి చెందారు. కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో క్రిమిసంహారకమందు తాగారు.చుట్టుపక్కల వారు గమనించి వ్యవసాయ పొలం వెళ్ళిన భార్య కూతురుకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. వెంటనే వారు జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందారని వైద్యులు తెలిపారు. కూతురు చిలువేరు, అనిత ,మా నాన్న మనస్థాపనతో మృతి చెందారన్నారు. ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

బాలు నాయక్ అంతిమయాత్రలోఎమ్మెల్యే హాజరు

తిమ్మాజిపేట : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలు నాయక్ అంతిమ యాత్ర సోమవారం నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచికుల్లా రాజేష్ రెడ్డి పాల్గొన్నారు.మండలంలోని పుల్లగిరి గ్రామపంచాయతీ కొడవత్ వద్దండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలు నాయక్ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి హైదార్చి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మృతువి గల కారణాలు తీసుకొని వారి అంతిమ యాత్రలో ఉన్నారు. కాంగ్రెస్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డిని పరామర్శించిన ఎంపీ డీకే అరుణ

తిమ్మాజిపేట : భార్యను కోల్పోయిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులను మహ బూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ సోమవారం ఆయనను కలిసి పరామర్శించి ఓదార్చారు.తిమ్మాజీపేట మండలం ఆయన స్వగ్రామం ఆవంచ కు మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ చేరుకొని శ్వేతారెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. లక్ష్మారెడ్డి పిల్లలతో మాట్లాడుతూ తల్లి లేని లోటు తీర్చలేమన్నారు.ఈ కష్ట సమయంలో మనో స్థైర్యాన్ని కోల్పోవద్దని సూచి ంచారు.ఆమె వెంట బాలత్రిపుర సుందరి సాహితి రెడ్డి ఉన్నారు.

ప్రపంచ నాయి బ్రాహ్మణ దినోత్సవం..

వెల్దండ : మండల కేంద్రంలో సోమవారం ప్రపంచ నాయి బ్రాహ్మణ దినోత్సవం పురస్కరించుకొని ఆసంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహి ంచారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపు కున్నారు.కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి కానుగుల వెంకట్ రాములు ,ప్రధాన కార్యదర్శి తిరుమలేష్,ఉపాధ్యక్షుడు సత్యనారాయణ,కార్యదర్శి ప్రసాద్, వెంకటయ్య, సర్వయ్య, శ్రీనివాసులు, నరేష్, రవి , శ్రీను, శ్రీకాంత్, మహేష్, ప్రసాద్ , నవీన్ పాల్గొన్నారు.

23 వరకూ నవోదయ ప్రవేశ పరీక్ష ఆన్‌లైన్ దరఖాస్తు గడువు

బిజినేపల్లి : మండలంలోని వట్టెం నవోదయ విద్యాలయం ప్రవేశ పరీక్ష తేదీ ఈనెల 23వ వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ పి.భాస్కర్ కుమార్ తెలిపారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రభుత్వ, లేదా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసు కోవాలని ప్రిన్సిపాల్ కోరారు. నవోదయలో ఆరవ తరగతి ప్రవేశం కోరకు అభ్యర్థులు ప్రస్తుతం ఐదో తరగతి (2024-25)ఉమ్మడి జిల్లాలోనే చదువుతూ వుండి,అభ్యర్థుల తల్లిదండ్రుల నివాసము ఉమ్మడి జిల్లాలోనిదై ఉండాలని ఆయన అన్నారు.ఆసక్తిగల అభ్యర్థులు ఏదైనా ఇంటర్నెట్ సెంటర్ ద్వారా లేదా మొబైల్ ఫోన్ ద్వారా ఆన్ లైన్ లో ఉచితంగానే దరఖాస్తు చేసుకోవచ్చు.

యువత ఉపాధి అవకాశాలు సృష్టించుకోవాలి :ఎమ్మెల్యే

వెల్దండ:యువత ఉపాధి అవకాశాలు సృష్టించుకొని జీవితంలో ముందుకు సాగాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కీర్తన ఆటోమొబైల్ స్టోర్ ను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువకులు ఉపాధి రంగాలను ఎంచుకొని అందులో రాణించి ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి , సింగల్ విండో మాజీ వైస్ ఛైర్మన్ సంజీవ్ కుమార్, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ , కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి, శేఖర్ నిర్వాహకులు మట్ట శివ పాల్గొన్నారు.

కొమ్ము వెంకటయ్య కు పరామర్శ..

నవతెలంగాణ -వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కొమ్ము వెంకటయ్య అనారోగ్యంతో ఇబ్బంది పడుతు ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. వెంకటయ్యను గ్రామ బీఆర్ఎస్ నాయకులు కొండలు యాదవ్ సోమవారం పరామర్శించి ఓదార్చారు.అనంతరం రూ. 3 వేల ఆర్థిక సాయం అందకేశారు. ఆయన వెంట మార్కండేయ, తాండ్ర శ్రీనివాసులు, ఆంజనేయులు, శేఖర్ ,వరుణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

చేప పిల్లల తయారీ కేంద్రాన్ని సందర్శించిన

- మత్స్య శాఖ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు

నవతెలంగాణ- బిజినేపల్లి



మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో దాదాపు 60 ఎకరాలలో చేప పిల్లల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు ఆధ్వర్యంలో వివిధ మండలాల జిల్లా డైరెక్టర్లు సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వాకిటి అంజనేయులు మాట్లాడుతూ గత నెల రోజులుగా జిల్లాలో ఎడతెరిపిలేని వర్షాల కారణంగా ప్రతి చెరువులు నిండుకుండల్లా ఉన్నాయన్నారు.ఇలాంటి తరుణంలో మత్స్య కారులు చేప పిల్లలు వదులుకోవడం మంచి అనువైన సమయమన్నారు. అందుకు అనుగుణంగా జిల్లాకు అతి సమీపంలో ఖానాపూర్ గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున చేప పిల్లల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అర్షించదగ్గ విషయమన్నారు. మత్స్యకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ చెరువులలో చేప పిల్లలను వదులు వదులుకోవాలని కోరారు. ఆయన వెంట జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మల అల్లోజి డైరెక్టర్లు అధ్యమోని నరసింహ వెంకటయ్య బంగారయ్య భానుచందర్ వడ్డేమాన్ రాము తదితరులు ఉన్నారు

వెల్దండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా ఎమ్మెలే తనిఖీ

నవ తెలంగాణ వెల్దండ

వెల్దండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అప్పటికే ఆసుపత్రి తనిఖీ చేస్తున్న జిల్లా అదనపు డి ఎం అండ్ హెచ్ ఓ భీమా నాయక్ తో కలిసి ఆసుపత్రి డాక్టర్లు , సిబ్బంది ఆశావర్కర్ల తో ఎమ్మెల్యే మాట్లాడారు. వర్షాకాలంలో ప్రబలే డెంగ్యూ చికెన్ గున్యా తదితర రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తుందని, రోగులకు సరైన వైద్యం అందించాలని సూచించారు. సందర్భంగా గ్రామస్తులు వైద్య సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి ఆసుపత్రిలో రెగ్యులర్ డాక్టర్ లేక రోగులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని



రెగ్యులర్ డాక్టర్ నియమించాలని కోరారు. త్వరలో ప్రభుత్వం డాక్టర్ పోస్టులను భర్తీ చేస్తుందనీ సమస్య పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వం ఆస్పత్రులపై నమ్మకం వచ్చే విధంగా డాక్టర్లు పనిచేయాలని తనకు సైతం గత రెండు రోజులుగా జలుబుతో ఇబ్బందులు పడుతున్నారని ఆసుపత్రి డాక్టర్ తో చూపించి మందులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్ , కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి, సింగల్ విండో మాజీ వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్ , సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు తిరుపతిరెడ్డి , శేఖర్ , నారాయణ కృష్ణ, శ్రీను నాయక్ , ఎండి రషీద్ , శివ , శ్రీను తది తరులు పాల్గొన్నారు.

నేడు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్లో ప్రజాపాలన దినోత్సవం

నవతెలంగాణ- కందనూలు

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ ఏర్పాట్లను పరిశీ లించిన జిల్లా కలెక్టర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17 న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం జరుప తలపెట్టిన కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ కలెక్టరేట్లో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు.సోమవారం, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, , జిల్లా అదనపు ఎస్పి రామేశ్వర్, ఆర్డిఓ సురేష్ బాబు,, తదితరులు ప్రజా పాలన దినోత్సవ తుది ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వేదిక, ఆహ్వానితులకు, సిటింగ్ ఏర్పాట్లు, తదితర వాటి గురించి సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. ఈ మేరకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు.



మంగళవారం ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, జి. చిన్నారెడ్డి, ముఖ్య అతిథిగా విచ్చేసి, ఉదయం 10.00 గంటలకు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించనున్నారు. ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు విచ్చేయనున్న నేపథ్యం లో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా నిర్వహించనున్న ఈ వేడుకల కోసం అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి రామేశ్వర్, కలెక్టరేట్ ఏవో చంద్ర శేఖర్, ఆర్డిఓ సురేష్ బాబు,అధికారులు పాల్గొన్నారు.

ప్రజా పాలనదినోత్సవంను జయప్రదం చేయండి

తాడూర్:తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని జయప్రదం చేయాలని డిప్యూటీ తహసీల్దార్ మహమ్మద్ అలీ ప్రకటనలో కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజాపాల దినోత్సవం మంగళవారం నిర్వహించ నున్నారని తెలిపారు. తాడూరు మండల కార్యాలయంలో పతాక ఆవిష్కరణ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు ప్రజలు మహిళా సంఘాల సభ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు

లడ్డు వేలపాటలో మల్ రెడ్డి సుధాకర్ రెడ్డి కైవసం



నవతెలంగాణ-అచ్చంపేట

ఉప్పునుంతల మండల పరిధిలోని సదగోడులో గ్రామంలో శ్రీకృష్ణ యువజన యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుని నిమజ్జనం ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. గ్రామస్తుల సమక్షంలో నిర్వహించినలడ్డు వేల పాటలో వినాయకుని లడ్డు 66 వేలు పలికింది. అదే గ్రామానికి చెందిన మల్ రెడ్డి సుధాకర్ రెడ్డి వేలం పాటలో లడ్డును దక్కించుకున్నారు. యువజన సంఘం నాయకులు లడ్డును అందజేశారు. సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు శేఖర్ , రమేష్ , పర్సు, శ్రీరామ్, పరమేష్ తదితరులు ఉన్నారు

మోడల్ స్కూల్ టీచర్లకు సన్మానం..

నవతెలంగాణ వెల్దండ

వెల్దండ మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో గత 12 నెలలుగా ఉపాధ్యాయులుగా, అధ్యాపకులుగా విధులు నిర్వహించి బదిలీపై వివిధ ప్రాంతాలకు వెళ్తున్న ఉపాధ్యాయులకు సోమవారం మండల నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న కళాశాల ప్రిన్సిపల్ పుష్పలత, వైస్ ప్రిన్సిపల్ రాధాకృష్ణ, ఉపాధ్యాయులను పూల మాలవేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ , పర్వత రెడ్డి, సంజీవ్ యాదవ్, వెంకటయ్య గౌడ్, రషీద్, పత్య , నారాయణ, తిరుపతి రెడ్డి ఉన్నారు.

తెలంగాణ సాయిధరైతంగా పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

నవతెలంగాణ- కోడేరు

ఎర్రజెండా నాయకత్వంలో వెట్టి చాకిరి, అంటరానితనం, గ్రామాల్లో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) కోడేరు మండల కార్యదర్శి నరసింహ ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం దేశానికేగాక ప్రపంచానికి తలమానికంగా నిలిచిందని ఆయన అన్నారు. 4000 మంది పేద ప్రజలు ఎర్రజెండా నాయకత్వంలో పోరాడి నేలకొరిగారని ఆ కాలంలో పది లక్షల ఎకరాల భూములు పేదల చేతికి దక్కాయని ఇది ఎర్రజెండా నాయకత్వంలో సాగినటువంటి పీడిత ప్రజల పోరాటమన్నారు. మతతత్వ బీజేపీ యిప్పుడు విమోచన దినంగా ప్రచారం చేస్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తుందని ఆరోపించారు.తెలంగాణ విలీన దినం వాస్తవాలు వక్రీకరణలు అనే పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు పి. రవి, వి. రవి,చంద్రయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.



ఎర్ర జెండా కష్టజీవులకు అండ

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు
- ప్రజా సమస్యలను గుర్తించి పని చేయండి.
- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్
- రైతు భరోసా నిధులను విడుదల చేయాలి



తెలకపల్లిలో..

నవతెలంగాణ- బిజినేపల్లి

రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని, ఎర్ర జెండా కష్టజీవులకు అండగా ఉంటుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు.మండల కేంద్రంలో సీపీఐ(ఎం) శాఖ మహాసభ మండల నాయకులు శుభకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వరదం పర్వతాలు హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు. రైతుబంధును రైతు భరోసాగా మార్చి ఎకరాకు 15000 ఇస్తానన్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు మొదటి విడత రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడంతో రైతులకు పెట్టుబడి సాయం అందక అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు.వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి 2 లక్షల పైన ఉన్న రుణాల్లో ఎప్పటిలోపు మాఫీ చేస్తారో స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు కొంపల్లి అశోక్, మండల కార్యదర్శి హనుమంతు శాఖ కార్యదర్శి చంద్రశేఖర్, నాయకులు మల్లేష్, మహమూద్ ,నరేష్ పాల్గొన్నారు

తెలకపల్లి : గ్రామాలల్లో ప్రజా సమస్యలను గుర్తించి పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని కారువంగా



బిజినేపల్లిలో..

గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభల సందర్భంగా సీపీఐ(ఎం) జెండా ఎగరవేశారు. అనంతరం సభలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు ప్రజా సమస్యలను గుర్తించి పనిచేస్తే పార్టీ బలోపేతం కావడానికి మరియు ఎదుగుదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అనంతరం గ్రామ శాఖ నూతన కమిటీ కార్యదర్శిగా గోపాసు లక్ష్మణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు నందిపేట భాస్కర్,గోరేటి కాశన్న, కృష్ణయ్య, ఆంజనేయులు,గాజుల శంకర్, మహిళలు పాల్గొన్నారు.

వంగూరు : సీపీఐ(ఎం) పోల్కంపల్లి శాఖ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభలో గ్రామ సమస్యలపైచర్చించి భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోవడం జరిగిందన్నారు.. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలోని సీపీఐ(ఎం) జండాను పోల్కంపల్లి సీనియర్ నాయకులు హుస్సేన్ గౌడ్ ఎగరవేశారు.అనంతరం ఈ మహాసభ ఉద్దేశించి



వంగూరులో..

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతా ఆంజనేయులు మండల కార్యదర్శి బి బాలస్వామి మండల కమిటీ సభ్యులు శివరాములు పాల్గొని మాట్లాడుతూ ఎర్రజెండా కష్ట జీవులకు అండ, దోపిడీ ఉన్నంతవరకు ఎర్రజెండా ఉంటుందన్నారు. ప్రభుత్వం పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి. బీభత్సం సృష్టించిన వర్షాలకు నష్టపోయిన రైతు లను గుర్తించి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు రాములు, మల్లయ్య, జంగయ్య ,ఆనంద్ ఉన్నారు.

సీపీఐ(ఎం) అగ్గలరి శాఖ గ్రామ కార్య దర్శిగా రమేష్

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోని జొన్నలబొంద గ్రామంలో సోమవారం సీపీఐ(ఎం) పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎం దశరథం హాజరై మాట్లాడారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరును గురించి చర్చించారు. రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన సూచించారు. గ్రామ అగ్గలరి శాఖ కార్యదర్శిగా రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, నరసింహ, రమేష్ నాయక్, చిట్టి,నాగరాజు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

28నుంచి 30 వరకూ

జాతీయ కౌన్సిల్ ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సమావేశాలు

కందనూలు : ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జర్నలిస్టుల జాతీయ కౌన్సిలింగ్ సమావేశాలు ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని మతుర పట్టణంలో జరుగుతున్నాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి కాలూరి శ్రీనులు తెలిపారు. జిల్లా కేంద్రంలో జరిగిన కమిటీ సమావేశంలోవారు మాట్లాడారు.దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పైన, జర్నలిస్టుల హక్కులు, బాధ్యతలు తదితర అంశాల పైన జాతీయ కౌన్సిల్ సమావేశాలలో చర్చించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు దుమర్ల భాస్కర్, ఉపాధ్యక్షులు గువ్వ వరప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాదం పరమేష్, లు ఉన్నారు.

పదోన్నతి ఉపాధ్యాయులకు క్లాస్ మేట్ క్లబ్ సన్మానం.!

నాగర్ కర్నూల్ రూరల్ :నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో క్లాస్ మేట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి, స్థానిక ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఇటీవల జిల్లాలో ఎస్జీటీల నుండి వివిధ సబ్జెక్టులలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు 'క్లాస్మేట్ క్లబ్-తెలంగాణ' వారు సన్మాన కార్యక్రమంనిర్వహించారు. కార్యక్రమంలో క్లాస్మేట్ క్లబ్ ఫౌండర్ వాస రాఘవేందర్, రాష్ట్ర అధ్యక్షులు పోల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు యశోద రెడ్డి, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, మహిళా అధ్యక్షులు భాగ్యమ్మ, డివిజన్ అధ్యక్షులు రమణ కుమార్, జ్యోతి, క్లాస్మేట్ క్లబ్ డివిజన్ సెక్రెటరీ కాజా, ట్రెజరర్ కిరణ్, నాగర్ కర్నూల్ ఎంఈఓ భాస్కర్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా మిలాడ్ ఉన్ నబి



వెల్దండలో..

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలో స్లిమ్ ప్రజలు మిలాద్ ఉన్ నబి పండుగను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు గుమ్మకొండ, ఆవంచ, గోరిట తదితర గ్రామాల్లో మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా సంతోషం ఆర్థిక అభివృద్ధిని అందించాలని మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరికొకరు మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తిమ్మాజిపేట మండల కేంద్రంలో మమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా మైనార్టీ యువకులు శాంతి ర్యాలీ నిర్వహించారు.

వెల్దండ :వెల్దండ మండల కేంద్రంలో సోమవారం ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింల ఆరాధ్యమైన మహమ్మద్ ప్రవక్త జయంతి పురస్కరించుకుని వెల్దండ మండల కేంద్రంలోని మసీదు నుండి గ్రామంలోని పురవీధుల మీదుగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం మసీదుకు చేరుకొని ప్రార్థనలు చేశారు. మిలాద్ ఉన్ నబి వేడుకలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. మైనారిటీల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని ప్రతి సంక్షేమ పథకం వారికి వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రషీద్ , నాయకులు సాదిక్ , హలీం తదితరులున్నారు.

తెలకపల్లి : మండల కేంద్రంలో మరియు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సోమవారం మగ్మత్ మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ముస్లింల సోదరులు మిలాద్ ఉన్



తెలకపల్లిలో..



నాగర్‌కర్నూల్‌రూరల్‌లో..

నబి వేడుకలు ఘనంగా నిర్వహించారు స్థానిక మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అక్కడినుంచి బ్యాండ్ మేళాలతో గంధం జెండాలు చేత పట్టుకొని పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి దర్గాల దగ్గర ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో యువకులు,పాల్గొన్నారు

నాగర్ కర్నూల్ రూరల్ : ఆదివారం రాత్రి నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని జామా మస్జిద్ లో మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా జశ్నే మీలాద్ ఉన్ నబీ కార్యక్రమంను మజీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ జైనలాబుద్దీన్ నక్ష్ బంది అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన వక్త మొహమ్మద్ సాజిద్ చిస్తీ మాట్లాడుతూ..మహమ్మద్ ప్రవక్త కంటే ముందు 1,24,000 మంది ప్రవక్తలు భూమిపైకి వచ్చారని, చివరి ప్రవక్త అయిన మహమ్మద్ ప్రవక్త 14 వందల సంవత్సరాల క్రితం భూమి పైకి అల్లా ఆజ్ఞతో రావడం జరిగిందని అన్నారు.. ఉచిత అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమాలలో భక్తులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గౌరవనాయ జూనీయర్ సివిల్ జడ్జి కోర్టు అచ్చంపేట

O.SNo 145 OF 2024

Between:

1.ఫాతిమా బీ భర్త కీ॥శే॥మొహమ్మద్ సర్దార్ ఖాన్,వయస్సు: 94 సం॥లు,వృత్తి: గృహిణి
2.మొహమ్మద్ అన్వర్ ఖాన్ తండ్రి కీ॥శే॥ మొహమ్మద్ సర్దార్ ఖాన్,వయస్సు:51సం॥లు,వృత్తి:ప్రైవేటు ఉద్యోగి.
3.ఫర్హత్ బేగం భర్త కీ॥శే॥మొహమ్మద్ ఖైరాత్ ఖాన్,వయస్సు: 59 సం॥లు,వృత్తి: గృహిణి.
4.మొహమ్మద్ ఈసా ఖాన్ తండ్రి కీ॥శే॥ మొహమ్మద్ ఖైరాత్ ఖాన్,వయస్సు: 26సం॥లు,వృత్తి:ప్రవేటు ఉద్యోగి.
5.ఉమామా బేగం తండ్రి కీ॥శే॥మొహమ్మద్ ఖైరాత్ ఖాన్,వయస్సు:24సం॥లు,వృత్తి: గృహిణి,అందరి నివాసం ఇంటి నెం. 1-107,ఆటోనగర్,అచ్చంపేట పట్టణం, నాగర్‌కర్నూల్ జిల్లా

... వాదులు

మరియు

To All concerned

..... ప్రతివాదులు

నోటీసు

నా క్లయింట్లు అయిన 1) ఫాతిమా బీ, 2) మొహమ్మద్ అన్వర్ ఖాన్, 3)ఫర్హత్ బేగం 4) మొహమ్మద్ ఈసా ఖాన్ 5) ఉమామా బేగం గారు అందరి నివాసం ఇంటి నెం. 1-107,ఆటోనగర్,అచ్చంపేట పట్టణం, నాగర్‌కర్నూల్ జిల్లా**To All concerned** పైన తెలిపిన కోర్టులో **Suit for Declaration of Legal Heirs** కేసు వేసినారు.అట్టి కేసు నందు **D1,To All concerned** పై కోర్టువారు పేపరు ద్వారా నోటీసు జారీ చేయుటకు ఆర్డరు ఇచ్చినారు.కావున ఈ నోటీసు పేపరు ప్రకటన ద్వారా **D1,To All concerned** గారికి తెలుపుట ఏమనగా,పైన తెలిపిన కేసులో కోర్టులో హాజరు నిమిత్తం తేది:18.10.2024 రోజున నిర్ణయించిడం జరిగినది.కావున పైన తెలిపిన తేదిలో ఈ కేసుకు సంబంధం ఉన్నవారు గానీ మీ తరపున న్యాయవాది గానీ కోర్టు ముందు ఉదయం 10:30గం॥లకు హాజరు కాగలరు.లేని యెడల కోర్టు వారుపై కేసుని ఏకపక్షముగా నిర్ణయించెదరు.

// కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

ఇట్లు
జి.రాజేందర్
అడ్వకేట్
అచ్చంపేట పట్టణ,
సెల్ నెం. 9440231223

మహారాజశ్రీ గౌరవనాయ జూనీయర్ సివిల్ జడ్జి కోర్టు అచ్చంపేట

O.SNo 36 OF 2023

Between:

సంగిశెట్టి చంద్రయ్య

... వాది

మరియు

అతినారపు మణెమ్మ మరియు ఇతరులు
1.సంగిశెట్టి కృష్ణమ్మ భర్త కాశయ్య,వయస్సు:42 సం॥లు,వృత్తి: కూలీ,నివాసం: చిన్న ముద్దునూరు గ్రామం తెల్కపల్లి మండల,నాగర్‌కర్నూల్ జిల్లా.
2.ఆవుల లక్ష్మమ్మ భర్త రామస్వామి,వయస్సు: 38సం॥లు,వృత్తి:కూలీ,నివాసం:అల్లాపూర్ గ్రామం తాడూరు మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా.
3.అతినారపు మాణేమ్మ భర్త వెంకటయ్య, వయస్సు: 60సం॥లు,వృత్తి: వ్యసాయం,నివాసం: రాంపూర్ గ్రామం లింగాల మండలం నాగర్‌కర్నూల్ జిల్లా.
4.గుంటి పుష్ప భర్త రాజు,వయస్సు: 37 సం॥లు,వృత్తి:కూలీ,నివాసం:తూడుకుర్తి గ్రామం నాగర్‌కర్నూల్ మండలం మరియు జిల్లా.
5.అతినారపు కృష్ణయ్య తండ్రి నారాయణ వయస్సు: 70సం॥లు,వృత్తి:మేస్త్రీ,నివాసం: రాంపూర్ గ్రామం లింగాల మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా.
6.అతినారపు శ్రీవాణి భర్త శ్రీను,వయస్సు: 31సం॥లు,వృత్తి:వ్యవసాయం,నివాసం: రాంపూర్ గ్రామం లింగాల మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా.

...ప్రతివాదులు నెం.6,9,17,19,21 మరియు 36

నోటీసు

నా క్లయింటు అయిన సంగిశెట్టి చంయ్య తండ్రి నర్సింహ్మ 46 సం॥లు,వృత్తి వ్యవసాయం,రాంపూర్ గ్రామం,లింగాల మండలం నాగర్‌కర్నూల్ జిల్లా గారు అతినారపు మణేమ్మ మరియు ఇతరులపై,పైన తెలిపిన కోర్టులో **Suit for partition** కేసు వేసినారు.అట్టి కేసు నందు ప్రతివాదులు నెం.6,9,17,19,21 మరియు 36 పై కోర్టువారు పేపరు ద్వారా నోటీసు జారీ చేయుటకు ఆర్డరు ఇచ్చినారు. కావున ఈ నోటీసు పేపరు ప్రకటన ద్వారా ప్రతివాదులు నెం. 6,9,17,19,21 మరియు 36 గారిక తెలుపుట ఏమనగా,పైన తెలిపిన కేసులో కోర్టులోహాజరు నిమిత్తం తేది 20-09-2024 రోజున నిర్ణయించిడం జరిగినది.కావున పైన తెలిపిన తేదిలో మీరు గాని మీ తరపున న్యాయవాది గానీ కోర్టు ముందు ఉదయం 10:30గం॥లకు హాజరు కాగలరు.లేని యెడల కోర్టు వారు పై కేసుని ఏకపక్షముగా నిర్ణయించేదరు.

// కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

ఇట్లు
జి.రాజేందర్
అడ్వకేట్
అచ్చంపేట పట్టణ,
సెల్ నెం. 9440231223

కోటకొండలో గణేష్ నిమజ్జనం



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో సోమవారం గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ ముఖ్య అతిథిగా పాల్గొని గణేష్ విగ్రహం వద్ద పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వినాయక ఉత్సవాలు కోటకొండ గ్రామంలో ఇంత పెద్ద మొత్తంలో జరుపడం హర్షణీయమని అన్నారు. శాంతియుతంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని సూచించారు. విఘ్నేశ్వరుని కృపతో ప్రజలు భక్తులు అనుకున్న పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా జరగాలని, అనుకున్న కోరికలు నెరవేరాలని భగవంతుని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. గ్రామాలలో చిన్నచిన్న గొడవలు జరుగుతూ ఉంటాయని, అలాంటివి పట్టించుకోకుండా పండుగలు ఉత్సవాల సమయంలో చిన్న పెద్ద, ధనిక, బీద తేడా లేకుండా అందరూ కలిసి ఉత్సవాలు జరుపుకోవడం గొప్ప సంతోషాన్నిస్తుందని తెలిపారు. అదే ఉత్సాహంతో గ్రామంలో ఐక్యమత్యంతో ఉండాలని సూచించారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను సన్మానించి, మెమెంటోలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ శివ శంకర్, పేట రూరల్ ఎస్ఐ రాముడు, బీజేపీ అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాసులు, విశ్వ హిందూ పరిషత్ ప్రచార ప్రముక్ పగడకుల బాలస్వామి, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనాన్ని పర్యవేక్షిస్తున్న జిల్లా పోలీస్ అధికారులు



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రంలో జరిగే గణేష్ నిమజ్జనం సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, డీ.ఎస్.పీ లింగయ్యలు ఆదివారం రాత్రి నుంచి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. గణేష్ శోభాయాత్ర నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు గట్టి బందోబస్తు నిర్వహించినట్లు తెలిపారు.

నరకయాతన

- బురదమయంగా రోడ్డు
- రాకపోకలకు అంతరాయం
- ఇబ్బందుల్లో వాహనదారులు, ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని చిన్నపొర్ల పెద్ద పొర్ల గ్రామాలకు వెళ్లే మధ్యలో చెరువు కట్టపై ఉన్న రోడ్డు వర్షం కారణంగా బురద మయంగా మారి ఫోర్‌విల్లర్, ద్విచక్ర వాహనదారులు, పాదచారుల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. చెరువు కట్టపై నుంచి నిత్యం పాఠశాల విద్యార్థులు, ఇరు గ్రామాల ప్రజలు, వాహనదారులు రాకపోకలు కొనసాగిస్తుంటారు. చెరువు కట్టపై ఉన్న రోడ్డు పై గుంతలు ఏర్పడడం, మరోపక్క బరదమయంగా మారడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందని వాహనదారులు, పాదచారులు వాపోతున్నారు. రోడ్డుపై వెళ్లాలంటే ప్రమాదవశాత్తు జారి కింద పడి పోయే అవకాశం లేకపోలేదని ద్విచక్ర వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క జారీ పడితే అటు చెరువులో పుష్కలంగా నీళ్ల ఉన్నాయని, ఇటుపక్క చెరువు ఆయకట్ట కింద వరి పొలాల లో పడిపోయే అవకాశాలు లేకపోలేదని వాహనదారులు, పాదచారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంపీ ఎన్నికల్లో చిన్న పొర్ల గ్రామానికి వచ్చిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి చెరువు కట్ట రోడ్డు విషయంపై దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా చెరువు కట్టపై ఉన్న ఇరు గ్రామాలకు వెళ్లే రోడ్డు కు మరమ్మతులు చేపట్టి ఇబ్బందులను తొలగించాలని ఇరు గ్రామాల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

సద్దలోనిపల్లిలో హోమం



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని సద్దాలోనిపల్లి గ్రామంలో 10వ రోజు వినాయక పూజ సందర్భంగా పూజారి పాండురంగయ్య ఆధ్వర్యంలో సోమవారం హోమం నిర్వహించారు. నడిగడ్డ హక్కుల పో రాట సమితి సభ్యులు సత్తన్న దంపతులు పట్టు వస్త్రాలతో సంప్రదాయంగా వినాయక పూజ, హోమాలలో కూర్చున్నారు. వీరితో పాటు స్వామి పూజలో పెద్ద బుడ్డన్న, కుచినెర్ల శ్రీకాంత్, గంటిల రామ్ గోపాల్, మాజీ సర్పంచ్ అశోక్ కుమార్, లింగమయ్య రామకృష్ణ, డీలర్ కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు జెండావిష్కరణ

నవతెలంగాణ - గట్టు

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం గట్టు మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం , తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సరిత రాణి, ఎంపీడీవో చెన్నయ్యలు సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. అధికారులు, ప్రజలు, యువతీ,యువకులు ఉదయం 9 గంటలకు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

అనుమానాస్పదంగా.. వ్యక్తి మృతి

నవతెలంగాణ - మల్దకల్

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని మద్దెలబండ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివ రాల ప్రకారం.. ఆదివారం వినాయక నిమజ్జనం ఉండటంతో మద్యం సేవించి డాన్సులు ఆడుకుంటూ తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో తన వ్యవసాయ భూమిలోని గుడిసెలో నిద్రకు ఉపక్రమించాడు. ఆ సమయంలో పాము కాటు వేయడంతో మృతి చెంది ఉంటాడని గ్రామస్తులు అను మానం వ్యక్తం చేశారు. ఆశన్నకు భార్య ఈశ్వరమ్మ , ముగ్గురు ఆడపిల్లలు , ఒక మగ పిల్ల వాడు ఉన్నట్లు తెలిపారు. పోలీసులకు సమాచారం అందజేయడంతో పోలీ సులు అక్కడికి చేరుకొని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని శవపరీక్ష నిమి త్తం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఏఎస్ఐ ఈశ్వరయ్య తెలిపారు.

కొలువుదీరిన ఏఎంసీ నూతన పాలకమండలి



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని మెట్రో ఫంక్షన్ హాల్ సోమవారం ఏఎంసీ చైర్మన్‌గా ఆర్.శివరెడ్డి, వైస్ చైర్మన్‌గా కే. హనుమంతు, డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏఎంసీ మార్కెట్ చైర్మన్లు పాలకమండలి ఉండగా గత శాసనసభ ఎన్నికలలో రాష్ట్రంలో బీఆర్ఎస్ ఓటమి చవిచూసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నుకున్న పాలక మండలిని రాష్ట్ర వ్యాప్తంగా రద్దు చేసింది. దీంతో నారాయణపేట ఏఎంసీ పాలకమండలి రద్దయ్యింది. కొన్నాళ్లపాటు పేటలో ఏఎంసీ చైర్మన్ కోసం ఇద్దరు వక్తులు పోటా పోటీగా ఉండగా మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీని అంటి పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు కొనసాగిస్తున్న ఆర్. శివరెడ్డి వైపు ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి,మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి మొగ్గు చూపగా ఎట్టకేలకు రాంపురం శివరెడ్డిని ఏఎంసి చైర్మన్‌గా ప్రకటించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు వివిధ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎందరో వీరుల .. రక్తతర్పణంతో తెలంగాణ విలీనం



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నాల్గు వేల మంది కమ్యూనిస్టు వీరుల రక్తతర్పణంతో తెలంగాణ విలీన మైందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి అ న్నారు. సోమవాంం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాల యంలో తెలంగాణ వారోత్సవ సమావేశం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు తెలంగాణ సమాజం అనుభవిస్తున్న స్వేచ్ఛ వాయువుల వెనుక వేలాది మంది కమ్యూనిస్టుల త్యాగం దాగి ఉందని, భూమి, భుక్తి కోసం , వెట్టి చాకిరీ నుంచి విముక్తి కోసం సాగిన మహో న్నత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిందని అన్నారు. ఈ పోరాటంలో దొడ్డి కొమరయ్య , భీమిరెడ్డి , నరసింహారెడ్డి, షేక్ బందగి షోయబుల్లాఖాన్ ,రావి నారా యణరెడ్డి, చాకలి ఐలమ్మ వంటి ఎందరో వీరులు పోరా టంలో పాల్గొనీ తమ జీవితాలను తెలంగాణ కోసం ధారపోశారన్నారు. వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా మొదలైన ఈ ప్రతిఘటన ఉద్యమం క్రమంగా భూ పోరాటంగా మారి ందని, దున్నేవాడికే భూమి దక్కాలని నినదించారని అ న్నారు. నిజాం రాచరిక, నిరంకుశ పాలన మీద తిరుగు బాటుగా మారి పెత్తందారులకు వ్యతిరేకంగా ఊర్లకు ఉర్లే ఏకమై ప్రజలు సంఘటితంగా పోరాడారని అన్నారు . 4000 గ్రామాలలో గ్రామ స్వరాజ్యాన్ని ఏర్పాటు చేశారని పది లక్షల ఎకరాల భూమిని రైతాంగానికి పంపిణీ చేశారని , అక్రమంగా తాకట్టులో ఉన్న భూమిని విముక్తి చేయడమే కాకుండా పశువుల పంపిణీ చేపట్టి పన్నుల వసూలను కూడా రద్దు చేశారని అన్నారు. జమీందారీ, దోపిడీకి అణచి వేతకు వ్యతిరేకంగా సాగిన ఈ రైతాంగ పోరాటంలో కుల పట్టింపులు కొట్టుకపోయి వివక్ష అంటరానితనం అంత మైందని అన్నారు. ప్రపంచ చరిత్రలో 5 సంవత్సరాల పాటు సాగిన సుదీర్ఘ మహోన్నత పోరాటంపై బీజేపీ వంటి మతోన్మాద పార్టీలు రెండు వర్గాల మధ్య జరిగిన పోరా టంగా చిత్రీకరించడం తగదని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఏమాత్రం సంబంధం లేని బీజేపీ తెలంగాణ గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు . రాజకీయ అవసరాల కోసం చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీకి ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాలన్నారు. రైతాంగ పోరాట దాటికి తట్టుకోలేక నిజాం రాజు చేతులెత్తి చేసిన సమ యంలో పటేల్ సైన్యాలు రంగంలోకి దిగి సాయుధ పోరా టాన్ని అణిచివేశారని, లేకపోతే నిజాం రాచరికం కుప్ప కూలేదని , ఈ మహోన్నత పోరాటంలో 4000 మంది అమరత్వం పొందగ వేలాది మంది కమ్యూనిస్టులు తమ జీవితాలను త్యాగం చేశారన్నారు.

ఇది ముమ్మాటికీ తెలంగాణ విలీనమే గాని విమోచన, విద్రోహ దినం కాదని అన్నారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలను బలపరిచి దున్నేవాడిదే భూమి అని నినదిస్తూ భూ పోరాటాలకు ప్ర జలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ , నాయకులు రామకృష్ణ, వీరేష్ , రామాంజనేయులు , రంగన్న, నవీన్, వెంకటేష్, మహేష్ , కృష్ణ , వెంకటరాజా , నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల చుట్టూ .. మురుగుగుంటలు

- విషసర్పాల సంచారించే అకవాశం
- ఇబ్బందుల్లో విద్యార్థులు
- పట్టించుకోనిఅధికారులు,ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల గ్రామంలో దళితవాడలో కొనసాగిస్తున్న ప్రాథమిక పాఠశాల చుట్టూ మురుగుగుంటలు దర్శనమిస్తున్నాయి. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన పరిస్థితి నెలకొంది. పాఠశాలలో 80 మంది విద్యార్థులకు పైగా ఉన్నారు. ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. ఆ పాఠశాల చుట్టూ మురికినీరు ఉండడంతో విద్యార్థులకు దుర్వాసన వెదజల్లుతుందని విద్యార్థులు పేర్కొంటున్నారు. పాఠశాలకు రావాలంటే భయ మేస్తుందని విద్యా ర్థులు అంటున్నారు. ఈ మురికి నీరు జిల్లా పరిషత్ పాఠశాల వెనక ఉన్న నుంచి దళిత వాడలో ఉన్న పాఠశాల వరకు వస్తున్నాయి. దీంతో ఆ నీళ్ల అలాగనే సగం నీళ్ల పోయి సగం మురికివాడా నీళ్ల అలాగనే ఉండిపోతున్నాయి. దీంతో మలేరియా, టైఫా యిడ్ , డెంగ్యూ తదితర విషజ్వరాల బారిన పడే అవకా శాలు లేకపోలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా మధ్యాహ్నం పూట విద్యార్థులు అన్నం తినాలంటే వాసనకి తినలేక తింటున్నామని , ఎవరికి చెప్పుకోవాలో.. ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. పాఠశాల వెనక ఆ నీటితో పాఠశాలలోకి పాములు సంచరించే అవకాశాలు ఉన్నాయని, వర్షపు నీటితో పాటు మురికి నీరు వచ్చి చేరడంతో విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉంటుందని దళితవాడ ప్రజలు వాపోతున్నారు. ఈ మురికి నీటితో అక్క డున్న విద్యార్థులకు రోగాలు వస్తే చూయిం చుకో వడానికి ఇబ్బందికరంగా ఉంటుందని, ప్రతిరోజు కూలీ పనులకు వెళ్లి ఇబ్బందుల మధ్య జీవనం కొనసాగిస్తున్నామని విద్యార్థుల తల్లిద ండ్రులు ఆం దోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా పరిషత్ పాఠ శాల నుంచి ఇక్కడున్న పాఠశాల వరకు డ్రైనేజీ కాలు వ ఏర్పాటు చేస్తే ఎలాంటి హాని కలగకుండా ఉంటు ందని కాలనీవాసులు అంటున్నారు. వర్షం ఎక్కువ వస్తే పాఠశాలకు వర్షపునీరు చేరే అవకా శాలు ఎక్కువగా ఉంటున్నట్లు విద్యార్థులు పేర్కొం టు న్నారు. సంబ ంధిత అధికారులు ఈ పాఠశాలను సందర్శించి నీటిని డ్రైనేజీ వైపు వెళ్లే మార్గం చేయా లని విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



ఘనంగా కుంభం శివకుమార్‌రెడ్డి జన్మదినం



నవ తెలంగాణ - మరికల్

నారాయణపేట జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కుంభం శివ కుమార్ రెడ్డి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ ప్రధాన చౌరస్తాలో కేక్‌కట్ చేసి, మిఠాయి, పేదలకు అరటి పండ్లు పంచారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బీ వీరన్న , కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు వినతమ్మ మాట్లాడుతూ ప్రజల జీవితంలో మార్పు కోసం నిరంతరం పరితపిస్తున్న శివకుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెసు పార్టీ నాయకులు, ఆనంద్ కుమార్, హరీష్, కోటకొండ ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, పెంట మీద సత్తయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నయ్య జంగిడి రవి, ఆంజనేయులు, గొల్ల రాజు, సూర్య ప్రకాష్, రామకృష్ణ, కేడిఆర్, అంజిరెడ్డి, గౌడప్ప వాళ్ళ రఘు, జీ. మల్లేష్, ధన్వాడ మండలం పీఏసీఎస్ అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, మరికల్ భూసంరక్షణ కమిటీ సభ్యులు బసాయపల్లి మల్లేష్, రాజ మల్లప్ప, జీ. గోవర్ధన్, బైసన్ రఘు, మంగలి రఘు, బొంత మొగులయ్య, ఇబ్రహీంపట్నం జనార్ధన్, పల్లె గడ్డ రాయుడు, శ్రీరాములు, రాములు, కురుమయ్య, శేఖర్,మండల పరిధిలోని వెంకటాపూర్, విజయ రెడ్డి, తీలేర్ ,పల్లె గడ్డ, మాధ్వార్ ,ఎలిగండ్ల, పసుపుల, ఇబ్రహీంపట్నం, పెద్ద చింతకుంట, రాకొండ, గ్రామ మాజీ సర్పంచ్ నరహరి, జయసింహారెడ్డి, మహమూద్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో అవకతవకలు

- గ్రామయువకుడు తానెం సత్యనారాయణ



నవాబుపేట : నవాబుపేట మండలంలోని కాకర్లపాడు గ్రామంలో ఉపాధి హామీ పథకంలో దాదాపు 120 మంది రోజూ పనిచేసే వారు దాంట్లో దాదాపు 30 మంది పనిచేయకుండా చేసినట్టుగా మస్టర్ పేమె ంట్ వేసి వారి అకౌంట్లో డబ్బులు వేయించి కూలీలతో ఫీల్డ్ అసిస్టెంట్ కుమ్మక్కు అయ్యారని గ్రామ యువకుడు తానెం సత్యనా రాయణ సోమ వారం ఒక ప్రక టనలో ఆరో పించారు. ఈ విషయంపై సం బంధిత అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్‌పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కొంత మంది కూలీలకు వందరోజుల ఉపాధి పని డబ్బులు ఇంతవరకు రాలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విష యం పై ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్‌ను వివరణ కోరగా.. ఉపాధి హా మీ పనుల్లో అవకతవకలు జరగలేదని కొందరు కూలీ వారి కుటుంబ సభ్యులకు పేరు మీద అద నం గా పనిచేసి హాజరు వేయిం చినట్లు తెలిపారు.





ఘనంగా వినాయక నిమజ్జనం..

మరికల్ : మండల కేంద్రంలోని మరికల్ ఆర్య వైశ్య , హనుమన్ వాడ వినాయక ఉత్సవ కమిటీ వినాయక నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్థాపన మొదటి రోజు నుండి కమిటీ సభ్యులు భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. గణపతి లడ్డును రూ.13వేలకు వైడి గుప్తా దక్కించుకున్నారు. కలశం, పండ్లు, 2000కు కండువా 800కు వేల ంలో దక్కించుకున్న వారికి శాలువాతో సన్మానించారు. అలాగే మరికల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బెలగొంది వీరన్న రూ. లక్ష 50 వేలకు హనుమాన్ వాడ వినాయక లడ్డును దక్కించుకున్నారు. బెల గొంది వీరన్న కు హనుమాన్ వాడ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. కార్యక్ర మంలో ఆర్య వైశ్య కమిటీ సభ్యులు అధ్యక్షులు పూరి గణేష్, ప్రధాన కార్యదర్శి ఇల్లూరి రమేష్, కోశాధికారి గుబ్బ శివకుమార్, రమేష్, అప్పంపల్లి వెంకటేష్, యాదగిరి, పాండు, శేషాద్రి, బాలస్వామి, పురి రాజు, నరేష్, భీమేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

నేడు జెండావిష్కరణ

నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఊట్కూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 8.30గంటలకు జాతీయ జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ధనంజయ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

కాకర్ల భీమయ్యకు సన్మానం



నవతెలంగాణ - నారాయణపేట

శ్యాసన్‌పల్లి రోడ్డు సరస్వతీ నగర్‌లోని మారుతి ఫ్రెండ్స్ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో కాకర్ల భీమయ్య ను సోమవారం ఘనంగా సన్మానించారు. వినాయక చవితి సందర్భంగా ముగింపు చివరి రోజు కావడంతో కాకర్ల భీమయ్యకు మారుతి ఫ్రెండ్స్ సంఘం ఆధ్వర్యంలో గణేష్ నిర్వాహకులు సన్మానించారు. గత కొంతకాలంగా మూడో వార్డులో భీమయ్య చేస్తున్న సేవలను గుర్తించి మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భర్త కాకర్ల భీమయ్యకు సన్మానించినట్లు వారు తెలిపారు. వార్డు సమస్యలతో పాటు ప్రతి సంవత్సరం గణపతి ఉత్సవాలలో ఆయన పాల్గొని చేస్తున్న కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ సన్మాన కార్యక్రమం చేపట్టినట్లు మారుతి ఫ్రెండ్స్ యువ సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ, తరుణ్, శ్రీనివాసరెడ్డి, రాఘవేందర్,దయాకర్, ప్రకాష్, బాల్ రెడ్డి, నారాయణరెడ్డి లతో పాటు మారుతూ ఫ్రెండ్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాకర్ల భీమయ్య మాట్లాడుతూ తమ వార్డులో ప్రజలందరూ కలిసికట్టుగా ఉండి గణేష్ నిమజ్జన శోభాయాత్రలో సంతోషంతో పాల్గొనాలని కోరారు.

డోలారోహణంలో .. కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు తిరుపతయ్య



నవతెలంగాణ - ధరూర్

ధరూర్ మండలంలోని కొత్తపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యం సోదరుడు శ్రీకాంత్ కుమారుడి డోలారోహణ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు తిరుపతయ్య హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాతపాలెం శ్రీనివాస్ గౌడ్, మధుసూదన్ బాబు, అమరావాయి కృష్ణారెడ్డి, అల్వాల రాజశేఖరరెడ్డి, డీ.ఆర్.శ్రీధర్, కుర్వ శ్రీనివాసులు, ఆనంద్‌గౌడ్, పెదొడ్డి రామకృష్ణ, కుర్వ పల్లి కృష్ణమూర్తి, ధర్మారావు తదితరులు ఉన్నారు.

విద్యార్థినీకి ఘన సన్మానం



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని అమరవాయి గ్రామానికి చెందిన ఎస్.గోకారన్న ఎస్.సువార్తమ్మ దంపతుల కుమార్తె ఎస్.రూబిక జాతీయ అగ్రికల్చర్ ఐకార్ విభాగంలో 383 ర్యాన్స్ సాధించి,కేటగిరి విభాగంలో 48 ర్యాంక్ సాధించింది. సోమవారం బీజేపీ మండల ఇన్‌చార్జీ పాల్వాయి రాములు, బీజేపీ మండల నాయకులు విద్యార్థిని ఎస్.రూబికను పూలమాల,శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ మండల ఇన్ చార్జీ పాల్వాయి రాముడు మాట్లాడుతూ తల్లిదండ్రుల కష్టాన్ని, వారి పేదరికాన్ని గుర్తించి విద్యార్థిని జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితం సాధించడం అభినందనీయమన్నారు. చదువుతోనే పేదరికాన్ని జయించవచ్చని అన్నారు. విద్యార్థినులు ఎస్.రుబికను ఆదర్శంగా తీసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సభ్యత్వ నమోదు కన్వీనర్ నీలిపల్లి తిరుపతి రెడ్డి, పెద్దొడి రెడ్డప్ప, ఎస్.కిషోర్, అమరవాయి మాజీ సర్పంచ్ తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.